ఇనిస్టిట్యూషన్సులో జరిగే అనేక సమస్యలు గురించి అనేక దఫాలు మంత్రి వర్గం దృష్టికి తీసుకురావడం జరిగింది. జీతాలు ఇచ్చే విషయం అయితేనేమి, లేబరేటరీ, లైబ్రరీ ఎక్విప్‌మెంటు మీద మీరు యిచ్చే గ్రాంటును దుర్వినియోగం చేయడం మొదలైన వ్యవహారాలు ఎన్నో జరుగుతూనే ఉన్నాయి. మీరు 100 శాతము టీచింగు గ్రాంటు యిస్తున్నా కూడా 3, 4, నెలలు జీతాలు యివ్వకుండా దుర్వినియోగం చేసిన సంఘటనలు ఉన్నాయి. నేను ఈ విషయాలు శ్రీ యం. వి. కృష్ణారావుగారి దృష్టికి తీసుకుని వచ్చాను. వాకాడు విద్యాసంస్థలలో 3 నెలలు 4 నెలలు మొన్న జనవరి నెలదాకా యివ్వకుండా ఉంటే వారు విచారణ చేయమని డి. ఇ. ఓ. ని పంపారు. డి. ఇ. ఓ. గారికి వాళ్లు ఎక్కడ దొరుకుతారో అర్థము కావడములేదు. డి. ఇ. ఓ. గారు ముందుగా ఫోనుచేసి పోతే డి. ఇ. ఓ గారు వస్తున్నారు అని తెలిసికొని పంటిడేట్స్‌తో సంతకాలు పెట్టమని టెలిగ్రాం ఇచ్చి ఉపాధ్యాయులచేత పంటి డేట్స్‌తో ఎక్విటన్సు రిజిష్టరులో సంతకాలు పెట్టించిన సంఘటనలు ఉన్నాయి. లేబరేటరీ లైబ్రరీలకు ఎక్విప్‌మెంటు ఖచ్చితంగా మీరు వస్తురూపములో యిస్తే బాగుంటుంది గాని గ్రాంటు రూపములో యివ్వడము మంచిదికాదు. కొన్ని విద్యాసంస్థలు ఇంటర్ స్టేట్ స్మగ్లర్స్ చేతులలో ఉన్నాయన్న విషయము కూడా నిర్వివాదాంశమైన విషయం. మొన్న 11 వ తేదీన నా ప్రశ్నకు సమాధానముయిస్తూ వాకాడు విద్యాసంస్థల అధినేతలు కొంతమంది ఇంటర్ స్టేట్ స్మగ్లింగ్‌లో ఇన్‌వాల్వ్ అయినారు. అరెస్టు చేయడానికి కూడా దొరకడము లేదనే విషయము ఈ శాసనసభలోనే ఒప్పుకున్నారు. మీరు లేకపోవచ్చు. అటువంటి వ్యక్తుల చేతుల్లో విద్యాసంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రిగారు, చల్లా సుబ్బారాయుడు గారు ఒప్పుకున్నారు. అటువంటి వ్యక్తుల చేతులలో ఈ విద్యా సంస్థలు ఉండడము న్యాయమైన విషయమా? ఎబ్‌స్కాండ్ అయిన వ్యక్తులు పరోక్షంగా విద్యా సంస్థలు నిర్వహించాలంటే చిన్న విషయం కాదు. దీని విషయంలో తీవ్రంగా ఆలోచించి అటువంటి విద్యా సంస్థలన్నీ ప్రభుత్వము స్వీకరించేటట్లు ఏర్పాటు చేయాలని నేను అభ్యర్థిస్తున్నాను. ఇక అప్‌గ్రేడు చేయవలసినటువంటి ట్యూటర్, డిమానిస్ట్రేటరు పోస్టులు అనేక చోట్ల ఉన్నాయి. ట్యూటరు, డిమానిస్ట్రేటరు పోస్టులు ఎబాలిష్ చేసి వీటిని కూడా అప్‌గ్రేడ్ చేసి లెక్చరరు పోస్టులుగా కన్వర్టు చేస్తే బాగుంటుందేమో ఆలోచించమని కోరుతున్నాను. జూనియర్ లెక్చరరు పోస్టులు కూడా డిగ్రీ కాలేజీలలో ఉన్నవి కనుక లెక్చరర్ పోస్టులుగా కన్వర్టు చేస్తే బాగుంటుందని నేను సూచన చేస్తున్నాను. ఈ నాన్ టీచింగు స్టాఫ్ ప్రైవేటు మానేజిమెంట్సులో ఉన్నటువంటి ఇన్‌స్టిట్యూషన్స్‌లో వాళ్ళ బావమరదులు, వారి అన్నదమ్ములు, మేనమామలు, మేనల్లుల్లు, వీళ్ళందరిని పెట్టుకుంటారు. నామకార్థమే వారి పేర్లు రిజిష్టర్సులో ఉంటాయి. కాని వాళ్ళు ఎప్పుడూ వచ్చిన పాపాన పోలేదు. నెలకు 10,000 రూపాయలు కనీసం నాన్‌టీచింగు స్టాఫ్, బినామీ నాన్ టీచింగు స్టాఫ్ మీదనే సంపాదించేటటువంటి ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సు వాకాడు ఇన్‌ట్యూషన్స్ ఉన్నాయి. అధికారులకు, డి.పి.ఐ. గారికి వ్రాసినా, శ్రీ యం. వి. కృష్ణారావు గారికి వ్రాసినా

వారు డి.ఇ.ఓ.ను మాత్రమే పంపుతున్నారు. డి.ఇ.ఓ.ను పంపితే వాళ్ళు జవాబు చెప్తుతారా ? గొప్ప వ్యక్తుల మీద విచారణకు ఒక జిల్లా విద్యాశాఖాధికారి పోతే అక్కడ ఎవరు కనబడుతారు ? బినామీ పెర్సన్స్‌ను ప్రొడ్యూస్ చేసి వీళ్ళే నాన్ టీచింగు స్టాఫ్ అని వాళ్లు చెప్పుతూ ఉంటే పాపము డి.ఇ.ఓ. గారు నల్ల మొఖము వేసుకుని వచ్చే పరిస్థితి ఉంటే డి.పి.ఐ. గారు ఎందుకు స్వయంగా చూడరు ? ఎడ్యుకేషన్ డిపార్టుమెంటునుంచి విజిలెన్సు సెల్ వాళ్ళను ఎందుకు పంపరు ? కేవలం డి.ఇ.ఓ. తోనే ఎంక్వయిరీ పరిమితం చేస్తారా ? ఎడ్యుకేషన్ సెక్రటరీ స్వయంగా పోయి ఎందుకు ఎంక్వయిరీ చేయకూడదు ? లేదు నేను ఒక్కటే చెబుతున్నాను. శ్రీ యం.వి. కృష్ణారావు గారినే రమ్మంటున్నాను. స్థానిక శాసన సభ్యులను పిలిచి ఎంక్వయిరీ కండక్టు చేయించండి. బినామీ నాన్ టీచింగు స్టాఫ్ వ్యవహారమైతేనేమి నాలుగు నెలలు జీతాలు యివ్వని వ్యవహారమైతే నేమి, ఏంటీ డెట్స్‌తో క్రెట్ యిచ్చి ఎక్విలెన్స్ రిజిష్టరులో సంతకాలు పెట్టించే వ్యవహారమైతే నేమీ నేను ఋజువు చేయడానికి సిద్ధముగా ఉన్నాను. శ్రీ యం.వి. కృష్ణారావు గారిని రమ్మనమని అర్థిస్తున్నాను. మీ ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే యిటువంటి విషయాలన్నీ సీరియస్‌గా తీసుకుని విద్యా విషయంలో ఖచ్చితమైన నిబంధనలు అమలు జరిపే ఏర్పాటు చేయమని నేను అర్థిస్తున్నాను. స్కూళ్ళలో వృత్తి విద్య విషయంలో సెంట్రలు ఎయిడ్ ఉందంటున్నారు. దానిని మనం ఎక్కువగా తెచ్చుకోడానికి ప్రయత్నం చేయాలంటే ఈ పథకం విస్తృతంగా అన్ని పాఠశాలలలో అమలు జరుపడానికి ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను.

12.40 p.m. ఇక వాకాడు విద్యా సంస్థలలో డి.ఎ. కు సంబంధించిన డిడక్టు చేసిన కంపల్‌సరీ డిపాజిట్ అమౌంటు 14 నెలల నుండి బ్యాంకులో డిపాజిట్ చెయ్యలేదు. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చింది విచారణ చేయలేదు. ఎందుకు డిపాజిట్ చేయలేదని నేను అడుగుతున్నాను. ఈ రోజు టెలిఫోన్ చేసి అడగండి 14 నెలలుగా మరి డిడక్టు చేసినటువంటి ఇంక్రీజ్‌డ్ డి.ఎ. పాళ్ళు డిపాజిట్ చేయకుండా మిస్‌ప్రోప్రియేట్ చేసి తినేస్తే, స్టాపు గతి ఏమిటి ? మరి ప్రభుత్వం ఎందుకు చూస్తూవూరుకో వాలని నేను అడుగుతున్నాను. ఇది ఎంతవరకు సబబుగా వుందని నేను అడుగుతున్నాను. ఇటువంటి స్పెసిఫిక్ కేసులు ప్రభుత్వం దృష్టికి తీసుకురమ్మంటూ వుంటారు కృష్ణారావుగారు. మరి నేను కృష్ణారావుగారి దృష్టికి స్పెసిఫిక్ ఇన్‌స్టెన్‌సెస్ తెస్తూవున్నాను. దాని మీద వెంటనే రామచంద్రన్‌గారిని రేపు రైలు ఎక్కించండి, వాకాడులో దిగమనండి. దీనిని రెమిట్ చేసారో లేక మిస్‌ప్రోప్రియేట్ చేసారో మీకు స్పష్టంగా అర్థం అవుతుంది. ఉపాధ్యాయులతో మేనేజ్‌మెంటు వారు చెలగాటం ఆడుతూవుంటే ఇది ఎంత వరకూ బావుందో ఒకసారి చూడమని నేను కోరుతున్నాను. ఇక స్కూల్ లెస్ సెంటర్సు 1971 లెక్కల ప్రకారం 5657 మన రాష్ట్రంలో వున్నాయి. 71 సంవత్సరం యివతల బహుశా 50 శాతం స్కూల్ లెస్ సెంటర్సు పెట్టి వుండవచ్చునని నేను ఊహిస్తున్నాను. అది ఊహామాత్రమే. పోతే స్కూల్ లెస్ సెంటర్సు ఇంకా పెరిగే వుండవచ్చుకూడా, ఎందుకంటే రీహేబిలిటేషన్ సెంటర్సు కొన్ని తయారవుతూ

వుంటాయి. అటువంటి చోట్ల కూడా స్కూల్సు పెట్టవలసిన అవసరం ఉంటుంది. స్కూలులెస్ సెంటర్సు సంఖ్య మొదట 50 శాతం చూపినా యిప్పటికి 10 శాతం 15 శాతం పెరిగేటటువంటి అవకాశం వుంది. కనీసం ఒక సంవత్సరంలో స్కూల్ లెస్ సెంటర్సు లేవు అని అనిపించుకుంటే మన రాష్ట్రం మొదటిదిగా రాగలిగితే మరి ఏకోపాధ్యాయ పాఠశాలలు పెట్టగలిగామని నిరూపించుకో గలిగితే బాగుంటుందని నేను కోరుతున్నాను. ఇక 1975 వరకు దాదాపు 4, 5 సంవత్సరాలు ఈ మూడవ డిగ్రీ కోర్సులో ఉండేవాళ్లకు ఫైనల్ ఎగ్జామినేషన్స్ రోజు విడిచి రోజు ఎగ్జామినేషన్స్ పెట్టేవారు వెంకటేశ్వరా విశ్వవిద్యాలయంలో. ఎందుకనో దురదృష్టవశాత్తూ ఈ సంవత్సరం మరి మూడేండ్లకు ఒకేసారి ఎగ్జామినేషన్ జరిపే పథకం పెడుతూ వుంది. ఇక వచ్చే సంవత్సరం ప్రతి సంవత్సరం ఎగ్జామినేషన్ ఉంటుంది. అందువల్ల డిగ్రీ కోర్సెస్‌లో త్రీ యియర్సుకు కూడా ఏ సంవత్సరమునకు ఆ సంవత్సరం కోర్సుకు ఎగ్జామినేషను పెట్టాలి. ప్రతి యియరు పెడుతున్నారు కాబట్టి ప్రతిరోజు పెట్టుకున్నప్పుడు యిబ్బంది వుండదు. కాబట్టి త్రీ యియర్సు కోర్సును ఒకేసారి జరిపేటప్పుడు రోజు విడిచి రోజు యీ సంవత్సరం కూడా ఫైనల్ యియర్ ఎగ్జామినేషన్సు జరిపితే బాగుంటుంది. దీనిని యీ ఒక్క సంవత్సరం కోసం మీరు ఎందుకు అభ్యంతరం పెడుతున్నారని నేను అడుగుతున్నాను. అభ్యంతరం పెట్టకుండా ఫైనల్ యియర్ డిగ్రీ ఎగ్జామినేషన్స్ వెంకటేశ్వరా యూనివర్సిటీలో ఆల్‌టర్‌నేటివ్ డేస్ నిర్ణయించేటటువంటి ఉత్తర్వులు జారీ చెయ్యాలని నేను కోరుతున్నాను. ఇక లిబరలైజ్‌డ్ పెన్‌షన్ స్కీమ్సు. మీరు 1969 నుండి అమలు జరుపుతున్నారు మరి రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్టుతో మీరు యివ్వవలసిందని యివ్వమని నేను అనను. కనీసం, మిగిలిన వాళ్లకు రిటైర్ అయి జీవించి వుండేవాళ్లకు అందరికి కూడా యీ నాటినుంచి అయినా యివ్వండి. దానికి ఒక టైమ్ లిమిట్ ఎందుకు పెట్టాలి, ఫలానా సంవత్సరానికి యివతలే యిస్తామని, రిటైర్ అయి యింకా జీవించి వుండే వారికి, మరి బ్రతికే జీవనం లేని వాళ్లకు, మరి కాలం గడుపుకోవడానికి యిబ్బంది పడే వ్యక్తులకు అందరికికూడా యీ లిబరలైజ్‌డు పెన్‌షన్ స్కీం యిక ముందునుంచి అయినా యిస్తే బాగుటుందని నేను కోరుతున్నాను. ఇక మన రాష్ట్ర ప్రభుత్వ విద్యా సంస్థలే కానీయండి. ప్రైవేటు మేనేజ్‌మెంట్సులో వున్నటువంటి విద్యా సంస్థలే కానీయండి, స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారం మనము పోస్టులు యివ్వడం లేదు. ఉదాహరణకు చెప్పాలంటే అప్పర్ ప్రైమరీ స్కూలు వుంది. దానికి బి. ఇ. డి. హెడ్‌మాస్టారు వుండాలి. గ్రేడ్-2 తెలుగు పండిట్ వుండాలి. గ్రేడ్-2 హిందీ పండిట్‌ను యివ్వగలిగామా అంటే యివ్వలేక పోయాము. మరి 7వ తరగతికి పబ్లిక్ ఎగ్జామినేషన్ వుంది. మరి హిందీ కంపల్‌సర్ సబ్జెక్టు చేశాము. మరి హిందీ పండిట్ లేకుండా హిందీ ఎగ్జామినేషన్‌కు 7వ తరగతి విద్యార్థి పోతే ఎంతవరకు న్యాయంగా వుంటుందో ఆలోచించమంటున్నాను. మరి స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారం కనీసం అటువంటి పోస్టులయినా గ్రేడ్-2 హిందీ పండిట్ తెలుగు పండిట్ పోస్టులపైనా ప్రతి అప్పర్ ప్రయిమర్ స్కూల్సులో యివ్వవలసిన అవసరం వుంది. స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారం అదే విధముగా కాలేజీలలో కానీయండి,

హైస్కూల్సులో కానీయండి, స్టాఫింగ్ ప్యాట్రన్ ప్రకారం అదే విధముగ కాలేజీలో కానీయండి. హైస్కూల్సులో కానీయండి అప్పర్ ప్రయిమరీ స్కూల్సు వంటివి కానీయండి స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారము పోస్టులు మంజూరు చేయాలి. అప్పుడే విద్య సక్రమంగా బోధించిన వాళ్లము అవుతాము. అయితే ఒక గ్రేడ్-1 తెలుగు పండిట్ పోస్టులు ఫుల్ గ్రోన్ హైస్కూల్సులో కూడా యీనాటికి లేవు. 10వ తరగతి వున్నటువంటి అన్ని హైస్కూల్సులో కూడా గ్రేడ్-1 తెలుగు పండిట్ పోస్టులు ఉండితీరాలి. కానీ చాలా హైస్కూల్సులో గ్రేడ్-1 తెలుగు పండిట్ పోస్టు లేకుండా గ్రేడ్-2 తెలుగు పండిట్స్ తోనే, మరి 10వ తరగతి కూడా ఆయనే టీచ్ చేస్తూంటే ఎంతవరకు గ్రేడ్-2 తెలుగు పండిట్ 10వ క్లాసు తెలుగు సబ్జెక్టు బోధించగలరో నేను ఆలోచించమని కోరుతున్నాను. ఇక యీ టీచర్సుకు సంబంధించి 1-4-60కి ఇవతల వాళ్లకు యివ్వవలసిన ఎరియర్సు అన్నీ కూడా యిచ్చారు. 1-4-68 ముందు వాళ్లకు యివ్వవలసిన ఎరియర్సు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎందువల్లనో నిష్కారణంగా ఆ ఎరియర్సును మాత్రం డిస్‌బర్సు చేయకుండా వుంటున్నారు. 1-4-60 ముందు టీచర్సుకు రావలసిన బకాయిలు అన్నీ వెంటనే మంజూరు చేసే అవకాశాన్ని ప్రసాదించమని నేను అర్థిస్తున్నాను. ఇక యీ టీచర్సుకు సంబంధించి రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్ కాని, డిక్లరేషన్ ఆఫ్ ప్రొమోషన్ కానియండి, పే ఫిక్సేషన్ కానియండి ఇంక్రిమెంట్లు మంజూరు కానియండి అవసరంగా మేనేజిమెంటు జాప్యం చేస్తున్నటువంటి సంఘటనలు ఉంటున్నాయి, పంచాయితీ సమితిలే కానీయండి, జిల్లా పరిషత్తులే కానీయండి ప్రైవేటు మేనేజ్‌మెంటులే కానీయండి ప్రభుత్వ ఆధీనంలో ఉండేటటువంటి సంస్థలే కానీయండి ఇటువంటి విషయాలలో జాప్యం చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. వెంటనే కృష్ణారావుగారు ఖచ్చితమైన ఉత్తర్వులు జారీ చేసి అటువంటి జాప్యం జరగకుండా చూడవలసి వుందని నేను అంటున్నాను. ఇక యీ ఎంటిసిడెంట్సు పద్ధతి తొలగించాలని ప్రతీ శాసనసభలోనూ చెబుతూనే యున్నాను. విద్యా పద్దులు వచ్చినప్పుడు, మరి యీ పద్ధతి తొలిగించలేదు. ఎందుకనో తెలియదు. కేవలం ఒక విద్యార్థి బి. యి. చదవడానికి కూర్చున్నా లేక సెకండ్రీ గ్రేడ్ ట్రైయినింగ్ స్కూలులో చేరినప్పుడే యీ యాంటిసిడెంట్సు వెరిఫై చేసి అతను పనికి రాని వ్యక్తి అయితే తీసివేయడం బావుంటుంది గాని రెండు సంవత్సరాలు ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఉద్యోగంలోకి వచ్చిన తరువాత యాంటిసిడెంట్సు వెరిఫై చేసి తీసివేసిన సంఘటనలు కూడా వున్నాయి. ఆ విధంగా కాకుండా ఎప్పుడైతే అతను ట్రైనింగ్‌కు పోతున్నాడో అప్పుడే అది వెరిఫై చేస్తే బాగుంటుంది. ఉద్యోగం వచ్చిన తరువాత యీ యాంటిసిడెంట్సు వెరిఫై చేయడం న్యాయం కాదు. పి. జి. కోర్సులు నెల్లూరు వగైరా చోట్ల పెడతామని వాగ్దానం చేశారు. మరి శ్రీకాకుళం కూడా వెనుకబడిన ప్రాంతమని మిత్రులు అడుగుతున్నారు. అలాంటి సెంటర్సులో పి.జి కోర్సులు వరంగల్ గుంటూరు యూనివర్సిటీస్‌కు వాగ్దానం చేసారు. మంచిదే వీలైనంత ఎక్కువ విస్తారమైన సబ్జక్ట్సులో స్టార్టు చేయగలిగితే బాగుంటుందని నేను కోరుతున్నాను. సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించి ఏ కొద్దిపాటి సబ్జెక్ట్సుతోనో యీా

సంవత్సరం ప్రారంభించడం జరిగింది. కొద్దిమంది విద్యార్థులను చేర్చుకోవడం జరిగింది. దానికి విస్తృతమైన ప్రచారం కూడా యివ్వలేదు. ఏ ఏ కోర్సులు స్టార్టు చేసినది ఆఖరుకు రాష్ట్ర శాసనసభ్యులకు తెలియనటువంటి పరిస్థితి వుంది, ఆంధ్ర ప్రాంతంలో వున్న విద్యార్థులు కానీయండి తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన విద్యార్థులు కానియండి అడ్మిషన్స్‌కు అప్లికేషన్‌లు పెట్టుకోవాలన్నా మరి ఏ ఏ సబ్జక్ట్సు ఉన్నాయో తెలియని పరిస్థితి ఉన్నది. రానున్న సంవత్సరంలో సైనా కేంద్రంతో సంప్రదింపులు జరిపి ఏ ఏ సబ్జక్ట్సు ఉన్నాయి యిక ఏ ఏ సబ్జక్ట్సు పెట్టబోతున్నారు, ఏఏ కోర్సులు స్టార్టు చేయ్యబోతున్నారు, ఆంధ్ర ప్రదేశ్‌కు ఎన్ని సీట్లు యియ్యబోతున్నారు అనేది తెలుసుకుంటే బాగుంటుందని నేను కోరుతున్నాను. ఇక డి.పి.ఐ. ఆఫీసు కానీయండి, ఇంటర్ మీడియేట్ బోర్డు ఆఫీసు కానియ్యండి మహాసముద్రాలుగా తయారయ్యాయి, ఎంత ఎఫిషయంట్ ఎడ్మినిస్ట్రేటర్‌ను ఆఫీసర్సుగా వేసినా మరి లెజిస్లేటర్సు వ్రాసిన కాగితాలకు కూడా సమాధానం లేనటువంటి పరిస్థితి వుంది. ముఖ్యమంత్రిగారి దగ్గరనుండిగాని, యం.వి. కృష్ణారావుగారి దగ్గర నుండిగాని కనీసం ముట్టినట్లు కాగితం వస్తుందేగాని మరి ఇటువంటి ఆఫీసు నుండి మాత్రం ఎక్‌నాలెడ్జి చేసినట్లుకూడా రావడం లేదు. మరి ఏమిటి యీ ఘోరమైనటువంటి విషయం. మరి సామాన్య ప్రజానీకం వ్రాసే లెటర్సు ఏమైపోతున్నాయో అర్థం కాదు. ఇక ఇంటర్‌మీడియట్ బోర్డులో అయితే 4 సంవత్సరాలనుంచి పాస్ సర్టిఫికేట్సు కూడా బయటికి పోలేదు. ప్రొవిజనల్ సర్టిఫికేట్సు కూడా బయటికి పోలేదు, మరే కాలేజి నుండి వ్రాసినా డి.పి.ఐ. ఆఫీసు నుండి వ్రాసినా మాటపలుకు ఉండనటువంటి సంఘటనలుకూడా వున్నాయి. మరి యీ డి.పి.ఐ., డైరెక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్ కానీయండి, హైయ్యర్ ఎడ్యుకేషన్ కానీయండి యీ గుమాస్తాల సూపరెండెంట్ల పర్సనల్ రిజిస్టర్సు చెక్ చేస్తున్నారా అని నేను అడుగుతున్నాను వచ్చిన కాగితాలకు సమాధానాలు పోతున్నాయా నోటు పెట్టి పై అధికారులకు పంపుతున్నారా లేదా వెంటనే చర్య తీసుకున్నారా లేదా మరి పి.ఆర్. 15 రోజుల కొకసారి అయినా చెక్ చెయ్యాలని అడుగుతున్నాను. చెక్ చేయకపోతే వాటి గతి ఏమిటని నేను అడుగుతున్నాను. విద్యా సంస్థల నుండి వచ్చే కాగితాలకు సకాలంలో జవాబు పోకపోతే మరి పరిస్థితులు ఏ విధంగా వుంటాయో ఆలోచించమని నేను కోరుతున్నాను. ఇక డైవర్షన్ ఆఫ్ అన్‌స్పెండు బాలెన్సెస్ 51 లక్షలు మిగిలి వుంటే కనీసం కొంత మంది స్కూలు బిల్డింగుకు అడిగినా యివ్వకుండా దేనికి డైవర్టు చేసారో తెలియని పరిస్థితిగా తయారయింది ఎడ్యుకేషను డిపార్టుమెంటు. లిటరసీ సెంటర్సు కావాలని మనము కోరుతున్నాము. ఎక్కువ పెట్టవలసిన అవసరం కూడా వుంది. చాలా తక్కువగానే వున్నాయి. అడల్టు ఎడ్యుకేషను అవసరాలు ప్రతీ ఒక్కరికీ తెలిసినవే. వీలుంటే అడల్ట్సు లిటరసీ సెంటర్సు పార్టు టైము ఉద్యోగులనైనా నియమించి ఆ వూళ్ళో వుండే స్కూలు టీచర్సే కానీయండి, వి.డి.ఒస్ కానీయండి రాత్రులు పాఠశాలలను అడల్ట్సుకు నిర్వహించడానికి ఏర్పాటు చెయ్యండి. నెల్లూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలలో యిప్పటివరకు ఎస్.జి. అమలు పరచలేదు. ఎందువల్ల అంటే ఆ జిల్లాలో

మార్పిడి జరిగింది. రికార్డ్సు అన్నీ గోల్‌మాల్ అయ్యాయని అందుచేత అమలు జరుగలేదని కృష్ణారావుగారు అన్నారు.

12-50 p. m. ఇప్పటికైనా సెలక్షను గ్రేడు అమలు జరిగిందా అని అడుగుతున్నాను. మ్యూజిక్ అండు డ్యాన్సు సబ్జక్టు ప్రతి ఉమెన్సు కాలేజీలో పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. టెక్స్టు బుక్సు ఎకడమిక్ ఇయర్ ప్రారంభంలో ప్రతి హైస్కూలుకు, కాలేజికి అందజేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఎలిమెంటరీ స్కూలు టీచర్సుకు లెజిస్లేటివ్ కౌన్సిలు ఎన్నికలలో ఓటు లేదు. ఎలక్షను కమిషనుతో సంప్రదింపులు జరిపి లెజిస్లేటివ్ కౌన్సిలు ఎలక్షన్సుకు ఎలిమెంటరీ స్కూలు టీచర్సుకు కూడా ఓటింగు హక్కు ఇప్పిస్తే బాగుంటుంది.

శ్రీ జె. వెంగళరావు :—వారికి మొత్తం ఎలక్షన్సు తీసివేసి క్లబ్ చేయాలని రికమెండు చేయాలని అనుకొంటున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—మొత్తం తీసివేస్తే ఎవరూ కాదని అనరు. కాని ఎలిమెంటరీ స్కూళ్ళలో పని చేస్తున్నటువంటి సెకండరీ గ్రేడ్ టీచర్సుకు ఓటింగు హక్కు లేదు, హైస్కూలులో పని చేస్తున్నటువంటి సెకండరీ గ్రేడు టీచర్సుకు ఓటింగు హక్కు ఉంది. ఎలిమెంటరి స్కూలులో ఉన్న సెకండరీ గ్రేడు టీచరు సీనియర్ మోస్టు మాన్ అయినా, రేపో మాపో రిటైర్ కాబోతున్నా వారికి ఓటింగు హక్కు లేదు. ఈయనకు మాత్రం ఓటింగు హక్కు ఉంది. అదృష్టవశాత్తు ఆయనకు హైస్కూలులో దొరికింది. దురదృష్టవశాత్తు ఈయనకు ఎలిమెంటరీ స్కూలులో దొరికింది. క్వాలిఫికేషను ఒక్కటే. కాని ఈయనకు ఓటింగు హక్కు లేదు. అదేవిధంగా బి.ఇ.డి. హెడ్‌మాస్టర్సు అప్పర్ ప్రయిమరీ స్కూలులో ఉంటే ఆయనకు ఓటింగు హక్కు లేదు. బి. ఇ. డి. అసిస్టెంటు హైస్కూలులో ఉంటే ఆయనకు ఓటింగు హక్కు ఉంది. ఈ డిస్క్రిమినేషను ఎందుకు? తీసివేస్తే మొత్తం తీసివేయండి. కాని ఎలక్షను కమిషను దృష్టికి ఈ విషయం తీసుకొని వచ్చి ఇటువంటి డిస్క్రిమినేషను లేకుండా చేస్తే బాగుంటుంది. పోలిటెక్నిక్సులో పని చేస్తున్న టీచర్సుకు దాదాపు 14 సంవత్సరాలనుంచి పే రివిజను జరుగలేదు. ఎందుకు జరగలేదో తెలియదు. కాబట్టి చీఫ్ మినిస్టరుగారు వెంటనే ఈ ఇష్యూను టేక్ అప్ చేస్తే బాగుంటుంది. ఇంజనీరింగు కాలేజీలలో పోస్టు గ్రాడ్యుయేషను కోర్సులు పెట్టగలిగితే బాగుంటుందనిమనవిచేస్తున్నాను. ఎట్లాగా బి.ఇ. పాసైనవారికి ఉద్యోగాలుదొరకడం లేదు. కాబట్టి వారు అది చదువుకొంటూ ఉంటారు. కాబట్టి పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ఎక్కడ వీలుంటే అక్కడ ఇంజనీరింగులో పెట్టగలిగితే బాగుంటుందని మనవి చేస్తున్నాను, పాలిటెక్నిక్సులో 25 సంవత్సరాలనుంచి సిలబస్‌ను మార్చడం జరగలేదు. పాత కాలానికి అనుగుణంగా ఆ సిలబస్ ఉంది. మనం ఈ రాకెట్ యుగానికి ప్రయాణం చేస్తూ ఉంటే ఆ బూజుపట్టిన పాత సిద్ధాంతాలను విద్యార్థులకు బోధిస్తు ఉన్నాము, కాబట్టి ఆ సిలబస్‌ను మారిస్తె బాగుంటుంది. మ్యూజిక్ అండ్ డ్యాన్సు కాలేజీలు 3 చోట్ల ప్రారంభించాలని నిర్ణయించారు. రాజమండ్రి,

మహబూబ్‌నగర్, ఖమ్మంలలో ప్రారంభించాలని నిర్ణయించారు. ప్రయివేటు కాలేజీలు కోట లాంటి చోట్ల ఉన్నాయి. అవి కూడా గవర్నమెంటు తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇక నాగార్జునసాగర్ ఇంజనీరుంగు కాలేజి నాగార్జునసాగరుకు తరలిస్తామని వాగ్దానం చేసి ఉన్నారు. అది వెంటనే తరలించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. బాయిస్ వర్కు షాప్సు అడిషనల్‌గా గూడూరు పాలిటెక్నిక్‌కు మంజూరు అయి ఉన్నది. ఇంతవరకు అది మొదలు పెట్టలేదు. అది వెంటనే మొదలు పెట్టేట్లు చేయాలని కోరుతున్నాను. గూడూరులో మైనింగు ఇన్‌స్టిట్యూట్ ఉంది. మైనింగులో డిగ్రి కోర్సులు కూడా పెట్టగలిగితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. నిరుద్యోగులుగా ఉన్నటువంటి ఇంజనీరింగు గ్రాడ్యుయేట్సు కాని డిప్లమో హోల్డర్సుకు కాని వెంటనే ఉద్యోగాలు కల్పించేటట్లు చేయాలని కోరుతున్నాను. మనం మొత్తం విద్యా విధానం-సిస్టం ఆఫ్ ఎడ్యుకేషన్ కాని మెతడ్ ఆఫ్ టీచింగు కాని సిలబస్ విషయంలో కాని రీ ఓరియంటేషన్ చేయవలసిన అవసరం ఉంది. అన్నీ కాలానుగుణంగా ఆలోచించడానికి ప్రత్యేకమైన కమిటి నియమిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాము. సూళ్లూరు పేటలో 3 లక్షల రూపాయలు విరాళంగా ఇస్తామని శ్రీ శివలింగం సెట్టియారు ముందుకు వస్తున్నారు. ఈ విషయం ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఒక టెక్స్‌టయిల్ మిల్ యజమాని, మద్రాసీ 3 లక్షల రు.లు ఉచితంగా ఇస్తామని అంటున్నారు. అటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే డిగ్రీకోర్సులు పెట్టడానికి అవకాశం ప్రసాదించాలని కోరుతున్నాను. బి.ఎ., బి.ఎస్.సి., బి.కాం., కోర్సులు ఈ సంవత్సరమే సూళ్లూరుపేటలో ప్రారంభించాలని కోరుతున్నాను. ఆశ్రమ స్కూల్సు పెట్టాలని అంటున్నారు. నెల్లూరు జిల్లాకు ఒకటి కేటాయించామని అంటున్నారు. ఇది ఫిషరుమెన్ విలేజీలోనే పెడతాము అంటున్నారు కాబట్టి తూపిలపాలెం లో పెట్టాలని కోరుతున్నాను. అక్కడ శ్రీ దేవానందరావుగారు ఒక గెస్టు హౌసు కట్టిస్తున్నారు. శ్రీ మునుస్వామిగారు ఒక రోడ్డు వేయిస్తున్నారు. శ్రీ ఎమ్. వి. కృష్ణారావుగారు అక్కడ ఆశ్రమ స్కూలు పెట్టగలిగితే అది మోడల్ విలేజిగా తయారు అవుతుంది. అందులో అది కోస్టల్ విలేజి. బ్రహ్మాండంగా సముద్రపు అలలు ఉన్నటువంటి గ్రామం. కాబట్టి ప్రత్యేకమైనటువంటి ఏర్పాటుతో దానిని ప్రసాదించాలని కోరుతూ తమరు టైము లేదంటున్నారు కనుక సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:—అధ్యక్షా, విద్యాశాఖ పద్దులను ప్రవేశపెట్టే సమయంలోనే ఈ బడ్జెట్ వివరణ, 20 సంవత్సరాలుగా విద్యలో జరుగుతున్నటువంటి విషయాలు, ప్రపంచ తెలుగు మహాసభల నివేదిక-ఇవన్ని సభ్యులకు తెలియడానికి వీలుగా ఇవ్వడం జరిగింది. ఈ పద్దులమీద ఈ రెండు రోజులలోను దాదాపు 69 మంది గౌరవ సభ్యులు చర్చలో పాల్గొని నిర్మాణాత్మకమైన సూచనలు చేయడం జరిగింది. చాలా సంతోషం. మన విద్యావిధానం అట్లా ఉంచి అసలు పరిస్థితులు ఎట్లాగున్నాయి, ఎంతవరకు వారిని మెరుగుపరిచామని సభ్యులు ఆలోచించాలని మనవిచేస్తున్నాను. మన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు

పదవీ స్వీకారం చేసేప్పుడు ఉన్న పరిస్థితిని ఈనాడు విశ్వవిద్యాలయాలలో ఉన్న పరిస్థితినీ చూస్తే మనం ఎంత మెరుగుపరచామో తెలుస్తుంది. మన వెంగళ రావుగారు పదవీ స్వీకారం చేసే ముందు పాఠశాలలలో చాలా అనుచిత పరిస్థితి ఉంది. క్రమశిక్షణ తగ్గిపోయి ఉంది. స్టాండర్డ్సు తగ్గిపోయి ఉన్నాయి. పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరుగుతూ ఉన్నది. చివరకు ఉపాధ్యాయులకు రక్షణ లేని పరిస్థితి గూడా ఉంది. అటు వంటి పరిస్థితి ఈ రోజున లేదు. విశ్వవిద్యాలయాలలో క్రమశిక్షణ ఈనాడు నెలకొని ఉన్నది. కాపియింగు లేకుండా చేయడం జరిగింది. చదువుయందు ధ్యాస ఏర్పరచడం, ఉపాధ్యాయులలో బోధన చేయాలనే భావన కలగడం జరిగింది. ఈవిధంగా కొంచము మెరుగైన పరిస్థితులు వచ్చాయని మనవిచేస్తున్నాను. విద్యా విధానం మన అవసరాలకు అనుగుణంగా లేదన్నీ, దానిని మార్చాలని ప్రధానమంత్రి దగ్గరనుంచి రాష్ట్రపతి దగ్గర నుంచి అందరూ చెబుతున్నారు. ఈ విద్యావిధానం మన పరిస్థితులకు అనుగుణంగా, మన అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దలేదనే భావం సర్వత్రా ఉంది. దానిని గురించి ఆలోచించవలసి ఉంది. అది నేషనల్ లెవల్‌లో చేస్తున్నారు. మన స్టేటు లెవల్‌లో కూడా మనం ఆలోచన చేయవలసి ఉంది. రీఓరియంటేషను చేయాలని శ్రీ శ్రీకృష్ణగారు శ్రీ శ్రీరాములుగారు, శ్రీ వెంకటరత్నంగారు, ఇంకా కొంత మంది గౌరవ సభ్యులు చెప్పారు. మన ఆశయానికి అనుగుణంగా విద్య ఉండాలి. డెమక్రసీకి సోషలిజానికీ సెక్యులరిజానికీ అనుగుణంగా విద్య లేకపోతే ఆ ఆశయాన్ని నెరవేర్చుకోవడం కష్టం అవుతుంది. చిన్నతనం నుంచే ఆ ఆశయాలు ఉండాలి. కాబట్టి అట్లా చేసుకోవలసిన అవసరం ఉంది. దానికి ఎడ్యుకేషన్ కమిషను వేసి ఆలోచిస్తే బాగుంటుందన్నారు. అది నేషనల్ లెవల్‌కు సంబంధించినది కాబట్టి ఇదివరకు ఎడ్యుకేషన్ కమిషన్సు రెండు వేసి ఉంచారు. అది నేషనల్ లెవల్‌లో ఆలోచన చేసారు, స్టేటు లెవెల్‌లో మన పరిస్థితులను బట్టి మన ఎలిమెంటరీ ఎడ్యుకేషనును, వృత్తి విద్యలను దృష్టిలో పెట్టుకొని మార్పులు చేయవలసిన అవసరం ఉంటే తప్పకుండా ఆ సూచనను పరిశీలన చేస్తామని మనవిచేస్తున్నాను. చాల మంది గౌరవసభ్యులు అడ్మినిస్ట్రేషన్ గురించి విమర్శించారు మనం 140 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. ఈ 140 కోట్లలో ఎక్కువగా ఉపాధ్యాయుల జీతాలకే పోతున్నది. దాదాపు ఏ 10% తప్ప మిగిలినది అంతా జీతాల క్రింద పోతున్నది. ఈ 10%లో అడ్మినిస్ట్రేషనుకు సంబంధించి ఉంది. దీనిలో మెయిన్‌టెనెన్సు వీటన్నింటికి ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. యాక్చువల్‌గా ప్రోగ్రామ్సుకు వచ్చేప్పటికిడబ్బు చాలాతక్కువ అవుతున్నది. ఈ సంవత్సరం 150 కోట్లు అయిందంటే ఎవరూ అనుకోనంతగా పెరిగిపోయింది. మేము క్రొత్తగా ప్రోగ్రామ్సు తీసుకున్నవి లేవు. కాని ఎట్లాగ పెరిగింది అంటె జీతాలు పెంచడం వల్ల పెరిగింది. అంతకన్నా ఏమీ కాదు. క్రొత్త స్కీము మేము ఏదీ తీసుకోడానికి అవకాశం లేకుండా పోయింది.

1-00 p. m. శ్రీ ఎ. శ్రీరాములు :—ఎడ్యుకేషను అన్న తరువాత సాలరీస్ ఉండక తప్పదు. క్రొత్త ప్రోగ్రామ్సు తీసుకోలేకపోయామంటే నాకు అర్థం కనిపించలేదు. Let not the Minister develop a feeling that the entire expenditure on

Education is being spent on salaries. Excepting on buildings and some equipment, 95% will have to be over salaries. So, do not create a feeling among the people that you are spending so much on the salaries.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఇన్నాళ్లుగా చేస్తూ వచ్చిన విమర్శ ఏమిటంటే—భవనాలు లేవు, వసతులు లేవు, ఛాక్ పీస్ కూడా లేదని విమర్శ చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఎడ్యుకేషన్ అంటేనే జీతాలు అంటున్నారు. టీచింగ్ స్టాఫ్ ఎక్కువగా ఉంటుంది కనుక జీతాలు ఉంటాయి.

శ్రీ సి. వి. కె. రావు :—జీతాలు మమ్మల్నిచూసి ఇస్తున్నారా ? అవసరం బట్టి ఇస్తున్నారు. కంప్లయింటు ఎందుకు ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఫాక్టు తప్ప కంప్లయింట్ కాదు. ఎక్కువ డబ్బు దీనికే వెడుతోంది, తీసుకోవలసిన కార్యక్రమాలు తీసుకోడానికి అవకాశం లేకపోయిందనే తప్ప మరేమీ కాదు. ఇది పెద్ద డిపార్టుమెంటు. లక్షల మంది ఆఫీసర్లు ఉన్న డిపార్టుమెంటు. దీనిని స్ట్రీమ్‌లైన్ చేయాలనే ఉద్దేశంతో చర్యలు తీసుకోవడం జరిగింది. డైరెక్టరేటును బైఫర్కేటు చేసాము. ఎలిమెంటరీ ఎడ్యుకేషనుకు ఎడిషనల్ డైరెక్టరును వేసాము. మంత్రిగారు చురుగ్గా చేస్తున్నారు కాని మిగతావారు చేయడం లేదన్నారు. అది సరైనది కాదు. మా ఆఫీసర్లు కూడా చాలా చురుగ్గా చేస్తున్నారు. లేకపోతే ఇంత డెవలప్‌మెంటు తీసుకురాగలిగేవారు కాదు. శాస్త్రి గారు క్రొత్తగా సెక్రటరీగా వచ్చారు. వారు 24 గంటలు పని చేసినా తరగని పని ఎన్ని కాగితాలు వస్తాయో, ఎంత కరస్పాండెన్స్ ఉంటుందో చూస్తే తెలుస్తుంది. ఇది మహా సముద్రం లాంటిది. ఇందులో చేతనైనంతవరకు శక్తియుక్తులను ఉపయోగించి పనిచేస్తున్నాం, ఆఫీసర్లు అందరూ చేస్తున్నారు, అందువల్లనే కొంతవరకైనా ముందుకు పోగలుగుతున్నాం ఎడ్మినిస్ట్రేషనును బైఫర్కేటు చేయడమే కాకుండా ఇన్‌స్పెక్షను విషయంలో చర్య తీసుకోడం జరిగింది. దాదాపు 7—8 సంవత్సరాలుగా ఇన్‌స్పెక్షను అనేది లేకుండా పోయింది. ఈ సంవత్సరం మొత్తం ఇన్‌స్టిట్యూషన్స్ అన్ని ఇన్‌స్పెక్టు చేయించాలనే ఉద్దేశంతో ప్రయత్నం చేస్తున్నాం. ఆఫీసర్లను పంపుతున్నాం. డిఇవో ఆఫీసులు, అన్ని ఆఫీసులు ఇన్‌స్పెక్ట్ చేయిస్తున్నాం. ఇంతవరకు గెజిటెడ్ ఇన్స్పెక్టర్లు డిఇవో ఆఫీసుకు ఎటాచ్ అయి ఉండేవారు. ఇప్పుడు రివెన్యూ డివిజనుకు ఒకరిని పెట్టి ఆ ఏరియా వారికి అప్పగించాము. సమితి లెవెలులో ఇవో, ఎడ్యుకేషన్, సమితి ఇనస్పెక్టరుకు పని డిస్ట్రిబ్యూట్ చేయడంవల్ల పని తేలిక అయ్యే అవకాశం కలిగింది. స్కూల్సు ఎట్లా పని చేస్తున్నాయి, ఎంతమంది విద్యార్థులున్నారు, ఎంత మంది టీచర్లు ఉన్నారు, ఎకనమిక్‌గా ఉందా లేదా అని తర్జన భర్జనలు జరుగుతున్నాయి. అవసరమైన చోట్ల స్కూల్సు లేవు, అనవసరమైన చోట పెట్టారు, అందువల్ల అటువంటి చోట్ల పిల్లలు లేరని ఆరోపణలు వస్తున్నాయి. దానిని చూడడానికి జిల్లా లెవెలులో ఒక కమిటీని పెట్టాం. వారు స్వయంగా చూసి పరిశీలన చేసి రేషనలైజేషను చేయడానికి ఏర్పాట్లు చేసాము. ముఖ్యంగా గ్రాంట్లు ఇవ్వడం విషయంలో చాలా స్ట్రిక్ట్‌గా అబ్జర్వు చేస్తున్నాం.

ఓరియంటల్ స్కూల్సులో కొంత గందరగోళం ఉందని ఆరోపణ వస్తే వాటిని ఇన్‌స్పెక్ట్ చేసి గ్రాంట్లు ఇచ్చే అధికారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్సుకు ఇవ్వడం జరిగింది. గ్రాంట్లు ఇచ్చేటప్పుడు రూల్సు, నార్మ్సు పెట్టి ఆ ప్రకారం ఇవ్వడం తప్ప యిష్టం వచ్చినట్లు దయాదాక్షిణ్యాల మీద ఇవ్వడానికి లేకుండా కట్టుదిట్టం చేసాం. ఇచ్చే గ్రాంట్లు కూడా వారికి సత్వరంగా అందేటట్లు, గ్రాంట్లు కోసమై ఇక్కడకు వచ్చి పైరవీలు చేయవలసిన పద్ధతిని మాఫీ చేసే ఏర్పాట్లు చేయడం జరిగింది. ఉపాధ్యాయులకు జీతాలు బట్వాడా చేయడంలో సరిగా అందడం లేదనే కంప్లయింట్సు వస్తున్నాయి. ఇవి ప్రైవేటు మేనేజిమెంట్లకు సంబంధించి ఎక్కువగా వస్తున్నాయి. అటువంటి చోట్ల డైరెక్ట్ పేమెంటుకు ఆర్డరు ఇస్తున్నాము. వారి ప్రొటెక్షన్ కోసం శాసన సభలో బిల్లు తేవడం జరిగింది. బిల్లు పెట్టారే తప్ప సరిగా అమలు కావడం లేదని వెంకటరత్నంగారు చెప్పారు. అటువంటివి ఎక్కడైనా ఉంటే చర్య తీసుకునే ప్రయత్నం చేస్తున్నాము. నోటీసులు ఇస్తున్నాము. వారికి ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పుడు ఒక ఆలోచన చేస్తున్నాము. సమితులలో కాని పరిషత్తులలో కాని డబ్బు డ్రా చేసిన తరువాత సరిగా టీచర్లకు ఇవ్వకుండా ఆ ఖర్చులు, ఈ ఖర్చులు పేరుచెప్పి కొంత తగ్గించుకుని ఇస్తున్నట్లు కంప్లయింట్సు వస్తున్నాయి. అటువంటి సందర్భంలో చెక్ సిస్టం ఏర్పాటు చేస్తే వారికి ఇవ్వవలసిన జీతాలు బ్యాంకు అక్కౌంటుకు క్రెడిట్ చేస్తే దుర్వినియోగం చేసే పరిస్థితులు పోతాయి. అంతేకాక బాంకింగ్ సిస్టం అలవాటు అవుతుంది. పొదుపు చేసుకునే అవకాశం కలుగుతుంది. బాంకుల్లో డిపాజిట్లు ఎక్కువ అవుతాయి. అందువల్ల చెక్ సిస్టం పెట్టాలని ఆలోచిస్తున్నాం. చాలామంది సభ్యులు యూనిఫారం ఎడ్యుకేషను కావాలి అన్నారు. మేనేజిమెంటు, సిలబసు విషయంలో యూనిఫారం పద్ధతి ఉండాలి. చాలా రకాలైన మేనేజిమెంట్లు ఉన్నమాట నిజమే. సమితులు, జిల్లా పరిషత్తులు, మునిసిపాలిటీలు ఉన్నాయి, వారినుంచి ఎడ్యుకేషను తీసుకుని ప్రభుత్వం నిర్వహించాలని సభ్యులు సూచించారు. చాలామంది ఉద్దేశం అదే. అది ఇప్పుడు సాధ్యమవుతుందా? ఎంతవరకు సాధ్యమవుతుంది అనేది ఆలోచించాలి. మునిసిపల్ స్కూల్సు విషయం. సెంట్ పర్సెంట్ గ్రాంట్లు ఇస్తున్నాము. తెలంగాణాలో మునిసిపల్ స్కూల్సు ప్రభుత్వం క్రింద ఉన్నాయి. ఆంధ్ర ఏరియాలో మునిసిపాలిటీల క్రింద ఉన్నాయి. యూనిఫార్మిటీ పెట్టాలనే ఉద్దేశ్యముతోనే మునిసిపాలిటీల క్రింద ఉన్న స్కూల్సు తీసుకోవాలనే సూచన పరిశీలన చేస్తున్నాము. అక్కడ వేసే సెస్సు ఇక్కడ కూడా వేసి మొత్తం స్కూల్సు ప్రభుత్వం తీసుకుంటే తెలంగాణాలోను ఆంధ్రలోను ఒకే యూనిఫారమ్ పద్ధతి ఉంటుందనే సూచనను పరిశీలన చేస్తున్నాము. సమితులు, జిల్లా పరిషత్తులకు సంబంధించినంతవరకు తీసుకునే ఆలోచన లేదు. ప్రభుత్వం టీచింగు గ్రాంటు ఇస్తున్నమాట నిజమే. మెయిన్‌టెనెన్సు గ్రాంటు 6 పర్సెంట్ కంటే ఇవ్వడం లేదు. మేనేజీరియల్ ఎసిస్టెన్సు అంతా వారు చూసుకోవలసిందే, బిల్డింగ్సు, డెవలప్‌మెంటు ప్రోగ్రామ్, అంతా వారు చూసుకోవలసిందే. ఆ బాధ్యత అంతా మనం స్వీకరించి ఒకేసారి లక్షల సంస్థలు నిర్వహించాలంటే ఇప్పుడు సాధ్యమయ్యే పరిస్థితులు

కనపడడం లేదు. 140 కోట్ల ఖర్చు చేస్తూంటే చాక్ పీసెస్ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము. అనుకున్నప్పుడు వీటిని అన్నింటిని తీసుకుని నిర్వహించడం ఎట్లా? దీనికి ఎటువంటి యంత్రాంగం ఏర్పాటు చేయవలసి ఉంటుంది? ఇటువంటివి అన్నీ ఉన్నాయి. అందువల్ల ప్రస్తుతానికి అటువంటి ఆలోచన లేదని చెబుతున్నాను. ప్రవేటు సంస్థలు తీసుకుంటే బాగుంటుందనే మాట చెప్పారు. శ్రీ రాములు గారు ప్రవేటు సంస్థలు పెట్టడం న్యాయం కాదు, ఏ దేశం విషయంలోనైనా ఎడ్యుకేషన్ మీదనే దాని డెవలప్‌మెంటు ఆధారపడి ఉంటుంది, విద్యార్థుల మీద ఆధారపడి ఉంటుంది. ప్రవేటు సంస్థలను ఎంకరేజి చేయకూడదు, ప్రభుత్వమే తీసుకుంటే బాగుంటుంది అన్నారు. అందుతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఐతే ఉన్న పరిస్థితులను కూడా మనం ఆలోచించాలి. ప్రభుత్వమే అన్ని సంస్థలూ నడిపితే చాలా మంచిది. ప్రభుత్వ ఆశయం ప్రకారం విద్యా విధానం ఉండాలి కనుక ప్రభుత్వమే నడపాలి. మనం ఆ పరిస్థితిలో ఉన్నామా? ఎంతవరకు నడపగలుగుతాము? ప్రభుత్వ కాలేజీల కంటే ప్రైవేటు కాలేజీలు ఎక్కువ ఉన్నాయి. ప్రైవేటు సంస్థలు చాలా ఉన్నాయి. అన్నింటిని తీసుకుని ఒకే సారిగా చేయాలంటే సాధ్యం కాదు. ఆ సుముహూర్తం కోసం ఎదురు చూడవలసిందే. ఎప్పుడో ఒకసారి అది జరిగి తీరుతుంది. ఇమీడియెట్‌గా చేసేదిలేదు. పోతే యూనిఫారమ్ సిలబస్ గురించి. ఇప్పుడు ఇంటర్ మీడియట్‌కి టెన్త్ 1-10 p. m.
క్లాస్‌కి స్టేటంతా ఒకే సిలబస్ యూనిఫామ్‌గా ఉంది. యూనివర్సిటీస్‌లో మాత్రం యూనిఫామ్‌టీ లేదు. ఉద్యోగస్తులు ఒక యూనివర్సిటి ఏరియా నుంచి ఇంకో యూనివర్సిటి ఏరియాకు ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు చాల ఇబ్బంది పడుతున్నారు. పుస్తకాల ప్రచురణలో కూడా కొన్ని సాధకబాధకాలున్నాయి. డిగ్రీ కోర్సుకి పుస్తకాలు తయారు చేయాలంటే తెలుగు ఎకాడమీ వారికి మూడు రకాలుగా చేయవలసి వస్తోంది. అందుచేత అన్ని యూనివర్సిటిలకి ఒకే పాఠ్య ప్రణాళిక ఉండడం న్యాయమే. దానిని గురించి మేము 23, 24 తారీకులలో వైస్ చాన్స్‌లర్‌తో మాట్లాడుతున్నాము. యూనిఫారమ్ సిలబస్ ఉండేటట్లుగా ప్రయత్నం చేస్తాము. శ్రీ రాములు గారు, శ్రీ కృష్ణ గారు టెక్స్టు బుక్స్‌లను గురించి చాల విమర్శనాత్మకంగా మాట్లాడారు. వాళ్లు చెప్పింది కరక్టే. ఇప్పుడు ప్రొఫెసర్లుగాని మరి ఎవరైనా గాని వ్రాస్తే వాటిని తెలుగు ఎకాడమీలో ప్రింటు చేస్తున్నారు. కాని వాటిని స్క్రూటినీ చేసి చేసే మిషనరీ మాత్రం మనం ఇంత వరకూ పెట్టలేదు. దానివల్ల వాళ్ల ఇష్టము వచ్చినట్లు వ్రాయడం జరుగుతూ వున్న మాట నిజమే. కాని గత సంవత్సరం ఎసెంబ్లీలో గౌరవసభ్యులు శ్రీ రాములు గారు పుస్తకాలు తీసుకువచ్చి చదివి వినిపించిన తరువాత దానిమీద కొంత చర్య తీసుకోవడం జరిగింది. కొంతవరకు కరెక్టు చేశాము. కాని ఇది చాలదు. అసలు టెక్స్టు బుక్స్ మన ఆశయాలకు తగినట్లుగా ఉండాలి తప్ప మన ఆశయాలకు విరుద్ధంగా అవి ఉంటే మనం చెప్పే విద్యా విధానం అంతా మనకు వ్యతిరేకమైన పరిస్థితులలో ఉంటుంది. నిష్ఫలం కూడా అవుతుంది. తెలుగు ఎకాడమీ వారు మూడు యూనివర్సిటి ప్రాంతాలలోనూ లెక్చరర్స్ మీటింగు పెట్టి సబ్జెక్టులు అన్నీ వాళ్లకిస్తే టెక్స్టు బుక్స్ వాళ్లందరూ స్టడీ చేయడం దాంట్లో తప్పులు గాని ఆగలు

విషయం మీద భేదాభిప్రాయం ఉంటే చర్చించడం జరిగింది. ఇప్పుడు తెలుగు ఏకాడమీ వారు సబ్జెక్టు వైజ్ కమిటిస్ కూడా ఫారమ్ చేశారు. అట్లాగే 10 వ క్లాసుకి దిగువ ఉన్న వాటికి కూడా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సబ్జెక్టు వారి కమిటిలు ఫారమ్ చేసి వాటిలో కూడా సరిచేయడానికి వారు కూడా ప్రయత్నం చేస్తున్నారు. సప్లయి విషయం కూడా సభ్యులు చెప్పారు. ఇప్పుడు 1 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు టెక్స్టు బుక్ ప్రెస్‌లో ప్రింటు చేస్తున్నారు. ఇంటర్, డిగ్రీ కోర్సులు అన్నీ తెలుగు ఏకాడమీ వాళ్లు చేస్తున్నారు. పి. జి. కోర్సెస్ వాటికి యూనివర్శిటి వాళ్లు ప్రింటు చేసుకుంటున్నారు. మెయిన్‌గా మనకు 1 నుంచి 10 వ క్లాసు బుక్సుకే ఈ సమస్య వస్తోంది. గత సంవత్సరం ఒక కోటి టెక్స్టట్ బుక్సు ప్రింటుచేయడం సప్లయి చేయడం జరిగింది. కొన్ని పుస్తకాలు లేటుగా ప్రింటు అవడం వల్ల దొరకలేదు అన్నారు. తరువాత అది కూడా సర్దుబాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం జాగ్రత్తపడి ఇప్పటికే 40 లక్షల పుస్తకాలు ప్రింటుచేసి అప్పుడే డిపోలకు పంపించేశారు. మే ఆఖరుకల్లా అన్నీ పంపించే ఏర్పాటు చేస్తున్నారు. ఇదివరకు 11 డిపోలు ఉంటే ఇప్పుడు 2 పెంచి 13 చేశాము. 7 సేల్స్ సెంటర్స్ కూడా పెడుతున్నాము. ఇవి కాకుండా 20 పాయింట్ల ప్రోగ్రాము క్రింద హెడ్ మాస్టర్స్ పుస్తకాలు కొని సప్లయి చేసేటట్లుగా పెట్టాము. స్పెషల్ ఫీజు ఫండు నుంచి తీసుకుని సప్లయ చేయమని వారికి చెప్పడం జరిగింది. అట్లాగే స్టూడెంట్సు కోఆపరేటివ్స గూడా ఆర్గనైజ్ చేస్తున్నాము. వాళ్ళ ద్వారా కూడా ఇవ్వడం జరుగుకుంది. సూపర్ బజార్స ద్వారా కూడా టెక్స్టట్ బుక్సు ఇచ్చే ఏర్పాటు జరుగుతుంది. ఎవరికి ఇష్టము వచ్చినట్లు వాళ్ళు ప్రైసు పెట్టకుండా టెక్స్టబుక్ ప్రెస్ వాళ్ళమాదిరిగా పేజికి ఇంతని రేటు ఫిక్సుచేసి ఇచ్చేదానికి కూడా ప్రయత్నం జరుగుతోంది. స్కూల్సు కొరకు చాలా ప్రెజరు వస్తోంది. అనేకరకాల ఇబ్బందులు వస్తున్నాయి. అందుకని 10 వ క్లాసుకి ప్రవేటుగా పరీక్షకు వెళ్ళటానికి కూడా ఈ సంవత్సరం ఏర్పాటు చేశాము. పరీక్షలలో కాపీలు కొట్టకుండా ఉండడానికి ఫ్లయింగ్ స్క్వాడ్స ఏర్పాటు చేశాము. గత రెండు సంవత్సరాలుగా చేసిన ఏర్పాటు వల్ల పిల్లలు బాగా చదువుకుని పరీక్షలకు వెళ్ళటం జరుగుతోంది. ఈరోజువే 10 క్లాసుకి ఇంటర్ మీడియట్‌కి పరీక్షలు జరుగుతున్నాయి. ప్రతిచోట విద్యార్థు లందరూచాలా ఉత్సాహంగా పరీక్షలకు వెళ్ళుతున్నారు. డిటెన్షన్ సిస్టమ్ ఉండా లని చాలమంది చెప్పడం జరిగింది. టీచర్స పిల్లలకి ప్రయివేటు చెప్పడం మొదలు పెట్టి తమ దగ్గరకి ప్రయివేటుకి రానివాళ్ళని తప్పించడం లాంటివిచేసి వాళ్ళలో వాళ్ళు పోటీలుపడి పిల్లలమీద వాళ్ళ ప్రభావాన్ని ఉపయోగించడం మొదలు కారణంగా ఆపద్ధతిని తొలగించడానికి ముందు నాన్–డిటెన్షన్ సిస్టమ్ మొదలు పెట్టవలసి వచ్చింది. ఇది మన ప్రాంతాలలో లేదు. పాశ్చాత్య దేశాలలోఉంది. అంటే పరీక్షలమీదే కాకుండా వాళ్ళ ఫెర్‌ఫార్మెన్సు మీద ప్రమోటు చేయడం జరుగుతుంది. డిటెంషన్ లేకుండా ఆర్టులో వాళ్ళని మెరుగు పరచాలని దీని ఉద్దేశం. ఆ ఉద్దేశంతోనే ఎస్. ఏ. ఆర్. టి. కూడా చాలా ప్రోగ్రామ్సు పెట్టడం జరిగింది. స్టేటువైడుగా ప్రోగ్రాములు పెట్టి వాళ్ళ స్టాండర్డు పెంచడానికి ఏదో

కార్యక్రమాలు తీసుకోవాలి అనేదానికి ట్రయినింగు ఇవ్వడం జరిగింది. మనకు హైస్కూల్ లెవెల్‌లో 10వ క్లాసుకి, అప్పర్ ప్రయిమరీ స్కూలు లెవెల్‌లో 7 వ క్లాసుకి పబ్లిక్ పరీక్షలు ఉన్నాయి. కాబట్టి ఎలిమెంటరీ లెవెల్‌లో 5వ క్లాసుకి పెడితే కొంత భయం ఉండి పిల్లలు చదువుకుంటారనే భావన ఒకటి ఉంది. వచ్చే సంవత్సరంనుంచి ఆ పద్ధతి కూడా పెడుతున్నాము. అలాగే యూనివర్శిటీలో కూడా పరీక్షల సిస్టము ఇప్పుడు చాలా మెరుగు పరచారు. అందుచేత ఉస్మానియా యూనివర్శిటిలో వచ్చిన బాడ్ రిప్యుటేషను అంతా పోయి ఇప్పుడు చాలా డిసిప్లిన్‌డ్‌గా ఉండే పరిస్థితికి మన వైస్-చాన్సలర్ జగన్ మోహనరెడ్డిగారు తీసుకువచ్చారు. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌మీద శ్రీరాములు గారు చెప్పారు. వారు చెప్పినది నిజమే. 60 నుంచి 70 పర్సెంటువరకు డ్రాప్ అవుట్ అవుతున్నారు. ఎందుచేత మానేస్తున్నారు ? అది కూడా వారే చెప్పారు. మనది బీద దేశం కనుక ఆర్థిక పరిస్థితులు దానికి కొంత కారణమని వారు అన్నారు ఆర్థిక పరిస్థితులు ఒక్కటే కారణం కాదు. పాఠశాల వాతావరణం కూడా బాగుండాలి. టీచర్సు సరిగ్గా చెప్పాలి. పిల్లలను ఎట్రాక్టు చేసే పరిస్థితులలో ఉండాలి. తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత వహించి పిల్లలను పంపాలి. అందరూ కలిసి పనిచేస్తేతప్ప డ్రాపు అవుట్స్ తగ్గించేదానికి వీలుండదు. అందరి సహకారం కావాలి. అక్కడికి డ్రాపౌట్సు తగ్గించడానికి మేము కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంటెన్సివ్ స్కీములు పెట్టాము. గరల్స్‌కి గాని బోయిస్‌కి గాని డ్రెసులు ఇవ్వడం స్కాలర్ షిపులు ఇవ్వడం బుక్ గ్రాంట్సు యివ్వడం మిడ్ డే మీల్సు పెట్టడంలాంటివి చేయడం జరిగింది. లిటరసి పెంచే ఉద్దేశంతో డ్రాప్ అవుట్ అయినవారికి నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషను అనిచెప్పి గవర్నమెంటు ఆఫ్ ఇండియా వాళ్ళు స్కీము పెట్టడం జరిగింది. అది అన్ని జిల్లాలకు విస్తరింపచేసి దాంట్లో డ్రాపుఅవుట్ అయిన పిల్లలకు చదువుచెప్పి వాళ్ళని కూడా అక్షరాస్యులుగా చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. ఎడల్టు ఎడ్యుకేషను గురించి మనం ఒక పెద్ద కేంపైన్ తీసుకోవలసిన అవసరం ఉంది. మన స్టేటులో 1971లో 26 పర్సెంటు దాకా లిటరసి ఉంది కనీసం నేషనల్ ఏవరేజిని అయినా అందుకునే దానికి కృషిచేయవలసిన అవసరం ఉంది. దానికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమం తీసుకుంటాము. మన ముఖ్యమంత్రిగారు ఎడ్యుకేషను వీక్ ప్రారంభోత్సవం చేస్తూ ఎక్కడైతే పాఠశాలలు లేవో అక్కడ ప్రయిమరీ పాఠశాలలు పెట్టవలసిన అవసరం ఉందని చెప్పారు. దానికోసం కూడా పథకం తయారు చేస్తున్నాము. పాఠశాలలు లేనిచోట పాఠశాలలు పెడతాము. సింగిల్ టీచరు స్కూల్సు ఉన్నచోట రెండవ మాస్టరుని వేసే ఫేజిడ్ ప్రోగ్రాం ఉంది. అప్పర్ ప్రయిమరీ స్కూల్స్‌లో బి.ఇ.డి.,ఎస్ ని అపాయింటు చేస్తున్నాము. అట్లాగే ఇన్ సర్వీసు వాళ్ళకు కూడా కొంత అవకాశం ఇవ్వడానికి దీంట్లో తీసుకోవడం జరుగుతుంది. 10 ప్లస్ 2ప్లస్ 3 స్కీము మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్‌లోనే అమలు జరపడం జరిగింది. ఇప్పుడు దేశమంతటా అమలుజరపాలని ప్రయత్నం చేస్తున్నారు. కాని మనం 1959 నుంచి మొదలు పెట్టేసి 1969 కి వచ్చేసరికి 10 క్లాసు ఏర్పాటు చేయడం జరిగింది. సిలబస్ రెవ్యూ చేయడానికి కూడా ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వర్క్ ఎక్స్‌పీరియన్సుడు ప్రోగ్రాముకూడా దీంట్లో తీసుకోవాలని

ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎడల్టు ఎడ్యుకేషను గురించి, రిటైర్డు టీచర్సుని వాలంటరీ ఆర్గనైజేషన్సుని తరువాత స్టూడెంట్సుని, వెకేషన్సులో, ఉపయోగించు కోవాలి. శ్రీరాములుగారు చెప్పినట్లు 4 లక్షల మంది అన్ఎంప్లాయిడ్ ఎడ్యుకేటెడ్ సోషల్ వర్కర్సుని తీసుకోవాలి. అయితే ఎట్లా ఎంతవరకు చేయగలుగుతాము? వారు దాదాపు 60కోట్ల రూపాయలు అవుతుందన్నారు. ఏమైనా దీనిని మాత్రం కొంత మాస్ మువ్మెంటు క్రింద తీసుకుని అందరూ ఇన్వాల్వు అయితే తప్ప వయోజన విద్యా స్కీము ఫలితాలు రావు. దీనిని గురించి కూడా ప్రయత్నం చేస్తున్నాము.

1-20 p. m. హెల్తు ఎడ్యుకేషనుగూర్చి నేను ఆరోగ్య మంత్రిగారు కూర్చొని మాట్లాడుతున్నాము. ఆరోగ్యమును కాపాడ్డము గురించి, జనాభా పెరుగుదలవల్ల వచ్చే నష్టం తెలుసుకొనడానికి, పరిమిత కుటుంబము గురించి తెలుసుకొనడానికి సిలబస్ తయారుచేసిపెడితే బాగుంటుందనే ఆలోచన వుంది. విమెన్ ఎడ్యుకేషను గురించి చాలమంది గౌరవ సభ్యులు చెప్పారు. ఎక్కడైతే జిల్లా హెడ్క్వార్టర్స్లో విమెన్ కాలేజీలు లేవో అక్కడ పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. స్థానికులు సహకరిస్తే విమెన్ కాలేజీలు పెట్టడానికి ప్రయత్నము చేస్తాము. రెసిడెన్షియల్ స్కూల్స్ బాగా పనిచేస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రాంతాలలో పెట్టాలని చెప్పడం జరిగింది. ఫేజ్డ్ ప్రోగ్రాంలో అన్ని జిల్లాలలో పెట్టడానికి ప్రయత్నం చేస్తాము. ఇప్పటికి 8 స్కూల్స్ ఉన్నవి. ఒకటి ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూలుగా పెట్టాము. సిల్వర్ జూబ్లీ రెసిడెన్షియల్ స్కూల్ కర్నూలులో పెట్టడం జరిగింది. గరల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టే విషయం ఆలోచనలో వుంది. ఇక జూనియర్ కాలేజెస్ గురించి చెప్పారు. జాబ్ ఓరియంటెడ్ కోర్సులు ప్రవేశపెడుతున్నాము. అనంతపురం జిల్లాలో పెట్టాలని అనంతవెంకటరెడ్డిగారు చెప్పారు. ఎక్స్పెరిమెంటలుగా పెట్టాము. ఈ సంవత్సరం ఎట్లా జరుగుతుందో చూసి వచ్చే సంవత్సరం అవి ఎక్స్టెండు చేస్తామని మనవి చేస్తున్నాను. యూనివర్శిటీస్ గురించి చెప్పారు. అనంతపురంలో యూనివర్శిటీ పెట్టాలని అన్నారు. వరంగల్లు, గుంటూరు సెంటర్లను యూనివర్శిటీలుగా చేయడానికి ముఖ్యమంత్రిగారు కృషిచేస్తేతప్ప యు.జి.సి.వారు ఒప్పుకొనలేదు. ఈ రెండూ వచ్చిన తరువాత మిగతావాటి గురించి ప్రయత్నము చేసుకొనవచ్చు. పి.జి. కోర్సులు పెట్టడానికే యు.జి.సి. వారు ఒప్పుకోలేదు. పి జి. కోర్సులకు అనుకూలముగా వుంటారని అంటున్నారు. వారు ఒప్పుకొంటే పి.జి. కోర్సులు కొన్ని కాలేజీలలో పెట్టడానికి ప్రయత్నము చేస్తాము. ఓరియంటల్ లాంగ్వేజస్, ఉర్దూగురించి చెప్పారు. వాటికి చాల ప్రోత్సాహము ఇస్తున్నాము. ఉర్దూ అకాడెమీ పెట్టడమే కాకుండా ఉర్దూకు ప్రభుత్వము పూర్తి సహకారము యిస్తున్నది. ఉర్దూ టీచర్ ట్రెయినింగ్ అనేది కావాలన్నారు. ట్రెయినింగు గత సంవత్సరం యివ్వాలనుకొన్నాము. వచ్చే సంవత్సరం 8 అదనపు సెక్షన్స్ పెట్టడానికి ప్రయత్నము జరుగుతున్నది. మరాఠీ, తమిళం, ఒరియా, కన్నడ, గుజరాతీ భాషలకు పూర్తి ప్రోత్సాహము యివ్వడం జరుగుతుంది.

డా. ఫతీమున్నిసా బేగమ్ (పెదకురపాడు) :— ఉర్దూ టెక్స్ట్ బుక్స్ గుంటూరుకు చేరలేదు. ఈ సంవత్సరం మే నెలవాటికే చేరే చర్య తీసుకొంటారా?

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఉర్దూ టెక్స్ట్ బుక్స్ గుంటూరుకు ఎందుకు వెళ్ళలేదో తెలుసుకొని వెళ్ళే ప్రయత్నము చేస్తాను. హిందీని గురించి, హిందీ పండిట్స్ అప్పాయింట్‌మెంట్స్ గురించి చెప్పారు. ఇతర రాష్ట్రాలలో బోగసు సర్టిఫికెట్స్ యిస్తున్నారు. దానివల్ల ఇక్కడున్న వారికి ఉద్యోగాలు రాకుండా పోతున్నవి. వారితో సమానమైన డిగ్రీలు కలవారికి రావడం లేదని చెప్పారు. మాకు కూడ రిపోర్టు వచ్చింది. ఎంక్వయిరీ చేస్తున్నాము. హిందీ సర్టిఫికెట్స్‌తో అట్లా ఉద్యోగానికి వచ్చినవారిపైన తీవ్రచర్య తీసుకొంటున్నాము. వారి సర్టిఫికెట్స్ కాన్సిల్ చేయడానికి ప్రభుత్వము వెనుకాడదు. అకాడమీల గురించి విమర్శ చేశారు. వాటిలో చాలమంది చాలకాలముగా వుంటున్నారని, కొత్త వారికి అవకాశము ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వము కొంతమందిని నామినేట్ చేసినా ఇతర సంస్థలనుంచి వచ్చినవారు కూర్చొని ప్రెసిడెంటును, వైస్ ప్రెసిడెంటును, సెక్రటరీలను ఎన్నుకొంటూ వుంటారు. అట్లా ఎన్నుకొన్నపుడు ఒక టరమ్, రెండు టరమ్స్, 3 టరమ్స్ వుండే అకాడమీలు చేసే దానిలో పొరపాట్లు వుంటే సర్దుబాటు చేయడానికి అవకాశము వుంటుంది. చాల కాలముగా వున్నారని చర్య తీసుకొనడం జరగదు. ఫొటోగ్రఫీ అకాడమీ గురించి విమర్శ చేశారు. అది కూడ ఆర్ట్ కాబట్టి ఒక అకాడమీని పెట్టారు. చీఫ్ సెక్రటరీగా ఫొటోగ్రఫీ వచ్చును అంతేకాని వారికోసము అకాడమీ పెట్టారవడం భావ్యము కాదు.

Sri A. Sreeramulu :— The way the Minister is replying, it is clear that pressure was there. Now my request is about academy and folk arts.

శ్రీ యమ్. వి. కృష్ణారావు :— ఫోక్ ఆర్ట్స్‌ని సంగీత నాటక అకాడమీ వారు టేక్ అప్ చేశారు. ప్రత్యేకముగా పరిశీలన చేస్తున్నారు. వారు చేయలేని పరిస్థితులలో దాన్ని గురించి ఆలోచన చేయవచ్చు. తోలు బొమ్మలు దానిలోకి వస్తుంది. ఒవాసీ గారు పిటిషన్ యిచ్చారు. ఎంక్వయిరీ చేయిస్తాను. వారు ఉర్దూ గురించి చెప్పారు. చర్యలు తీసుకొంటున్నాము. ప్రపంచ తెలుగు కాన్ఫరెన్సు గురించి చెప్పాలి. ఛార్టర్డ్ అక్కౌంటెంట్ చేత ఆడిట్ చేయబడిన జమా ఖర్చుల నివేదికను యిచ్చాను. తెలుగు మహాసభల తరువాత సమైక్యత, సుహృద్భావము మన రాష్ట్రములో పెంచడమే కాకుండా ఇతర రాష్ట్రాలలో వున్న తెలుగువారిలో ఉత్సాహము, సన్నిహిత సంబంధము ఏర్పడ్డము జరిగింది. దానిని సుస్థిరం చేసుకోవాలని ఇంటర్‌నేషనల్ యూనివర్శిటీని ఏర్పాటు చేశాము. కల్చరల్ మ్యూజియమ్‌ని ఏర్పాటు చేస్తున్నాము. సెక్రటేరియట్‌లో సెల్ ఏర్పాటు చేశాము, ఇతర రాష్ట్రాలలోని తెలుగు సంస్థలకు ఈ సంవత్సరం 20 లక్షల రూపాయలు ఇచ్చాము. మద్రాసులోని విద్యా సంస్థలకు గత సంవత్సరం 2 లక్షలు యిచ్చాము. ఢిల్లీలోని సంస్థలకు 6 లక్షలు. ఈ సంవత్సరం 11 లక్షలు యిచ్చాము. ఇతర రాష్ట్రాలలో వున్న తెలుగు పిల్లలు చదువుకొనడానికి ఇది వరకు ఎన్నడూ జరగనంత పెద్ద ఎత్తున సహాయము ఇప్పుడు చేశాము. గత సంవత్సరమును కల్చరల్ ఇయర్ క్రింద డిక్లేర్ చేశాము. ఓల్డ్ ఏజ్ కళాకారులకు

ఇది వరకు 100 మందికి పెన్షన్ యిస్తూ వుంటే మరొక 35 మందిని అదనముగా చేర్చి 135 మందికి యిస్తున్నాము. జిల్లా లెవెల్‌లోను, స్టేటు లెవెల్‌లోను కల్చరల్ ఫెస్టివల్స్‌ని ఏర్పాటు చేసి ప్రజలలో 20 సూత్రాల కార్యక్రమాన్ని ప్రచారం చేయడానికి, ఆర్టిస్ట్స్‌కి ప్రోత్సాహము యివ్వడానికి ప్రయత్నము జరుగుతున్నది. టెక్నికల్ ఎడ్యుకేషను, టెక్నికల్ స్కూల్స్‌ని పెట్టాలన్నారు. మల్టీపర్పస్ హైస్కూల్స్‌లో వున్న మెషినరీని వినియోగించుకొని ఎంప్లాయిమెంటు డిపార్టుమెంటు, టెక్నికల్ ఎడ్యుకేషను డిపార్టుమెంటు వారు కలిసి ఏదైనా చేస్తే బాగుంటుందని నేను, అంజయ్యగారు, భాట్టం శ్రీరామమూర్తిగారు చర్చించాము. డైరెక్టరు ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషను, డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషను, డైరెక్టరు ఆఫ్ ఎంప్లాయిమెంటు ఈ ముగ్గురితో ఒక కమిటీని వేసి ఒక స్కీమును తయారు చేయాలని అన్నాము. ఆ స్కీమునుబట్టి టెక్నికల్ స్కూల్స్‌ని గురించి ఆలోచించవచ్చును, పాలిటెక్నిక్స్ పెట్టడం మంచిది అన్నారు. అది సాధ్యము కాదు. తిరుపతిలో పెట్టారు. ప్రతి తాలూకాలోను పెట్టడం సాధ్యం కాదు. టైప్ అండ్ షార్టుహేండ్ ఎగ్జామినేషన్స్ గురించి చెప్పారు. సర్టిఫికెట్స్ జారీ చేయడం జరిగింది. ఇంకా ఏమైనా వుంటే ఎంక్వయిరీ చేసి సర్దుబాటు చేసుకొనవచ్చు. పి. జి. కోర్సులు ఇంజనీరింగ్ కాలేజీలలో పెట్టాలన్నారు. ఆ కోర్సు పెట్టాలంటే డబ్బుతో సంబంధించిన విషయము. రీజినల్ ఇంజనీరింగ్ కాలేజిలో వుంది. దాన్ని గురించి పరిశీలించడం జరుగుతుంది. స్పోర్ట్సు గురించి ఒక్క మాట చెప్పాలి. ఇదివరకు 7 లక్షలు వున్నదానిని 20 లక్షలకు పెంచాము. ప్రతి జిల్లాకు 5 వేలు ఇచ్చేసి ఇప్పుడు 25 వేలు ఇస్తున్నాము. విద్యార్థులలో క్రమశిక్షణకు క్రీడారంగం తోడ్పడు తుంది కాబట్టి ప్రతి పాఠశాలలో ఇదివరకటి కంటే ఇప్పుడు క్రీడారంగానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నాము. అలాగే లైబ్రరీసుకి సంబంధించిస్కూల్ లైబ్రరీస్, జనరల్ లైబ్రరీస్ వీటి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి.వి.కె. రావు :— పోస్ట్ గ్రాడ్యుయెట్ కోర్స్ కాకినాడలో పెట్టడం గురించి నేనుచెప్పాను. దాని గురించి మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ జె. వెంగళరావు :— కాకినాడకు ఇప్పుడురాదు.

Sri A. SreeRamulu:—The Minister has admitted that there is mass illiteracy and our education system has not become purposeful, Considering these two points, will the Government consider setting up of a Commission at the State level to go into those aspects so that we can streamline our own system.

శ్రీ యం. వి. కృష్ణారావు :—నేను ఇంతకు ముందే చెప్పాను. ఇప్పుడున్న ఎడ్యుకేషన్‌ను రిఓరియంట్ చేసి, దానికి కమీషన్ వేయాలో, ఏమి చేయాలో ప్రభుత్వం ఆలోచిస్తుంది. కమీషన్ వేయవలసిన పరిస్థితి వుంటే తప్పకుండా వేస్తాము.

శ్రీ కె. రంగదాస్ :—సిక్స్ పాయింట్ ఫార్ములాకు విరుద్ధంగా ఎపాయింట్‌మెంట్స్ జరుగుతున్నాయని మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను.

హైదరాబాదులో డి.ఇ.ఓ. అఫీసులో 50 మందికి ఉద్యోగాలు ఏవిధంగా ఇవ్వబడ్డాయో వారి దృష్టికి తీసుకువచ్చాను. ఆఫీసులో జాప్యం తొలగించడానికి ప్రయత్నిస్తామని వారు హామి ఇవ్వలేదు.

శ్రీ యం.వి. కృష్ణరావు:— నేను విచారించాను. ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌చేంజ్ నుంచి పిలిచి చేసిన సెలక్షన్‌లో అవకతవకలున్నాయని డి.ఎస్.ఇ. విచారణ చేసి కాన్సిల్ చేశారు. ఇప్పుడు డైరెక్టుగా గుంటూరు నుండో మరెక్కడినుండో తెచ్చి వేయడానికి వీలులేదు. అలా వేస్తె వారి ఉద్యోగాలు పోతాయి.

Sri Syed Hasan ..The Minister has not said about the elimnation of Urdu Medium Schools and also keeping the Lecturers posts vacant and other Urdu Medium teachers posts for a long time.

శ్రీ యం.వి. కృష్ణారావు:— ఎవైలబుల్‌గా వుంటే ఉర్దూవారిని వేస్తారు లేకపోతే ట్రయినింగ్ స్కూల్స్ పెడతామని చెప్పాను.

Mr. Speaker:—The Question is :

To reduce the allotment of Rs. 140,38,08,500 for Education by Rs. 100/-

Failure to take over all the managements of PanchayatRaj Institutions, Municipalities and private managements by the Government.

To reduce the allotment of Rs. 140, 38, 08, 500 for Education by Rs. 100/-

విశాఖపట్నం దగ్గరలో యున్న హైస్కూలును జూనియర్ కాలేజీగా మార్చి పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడనందున, విశాఖపట్నం గాంధీ గ్రాంలోను, విద్యార్థులకు సీట్లు దొరకక అనేక విధాలుగ ఇబ్బందులు పడుచున్నందున.

To reduce the allotment of Rs. 140, 38, 08. 300 for Education by Rs. 100/–

విశాఖపట్నం దగ్గర మ్రిపాలెం రైల్వే క్వార్టర్సులో యున్న ఎయిడెడ్ స్కూలుమ ప్రభుత్వం స్వాదీనం చేసుకోనందున.

The reduce the allotment of Rs. 140,38,08,500 for Education by R,.200/-

ప్రాథమిక సెకండరీ విధ్యను పటిష్టవంతం చేయడానికి ఒక సమగ్ర పథాకాన్ని రూపొందించ లేనందుకు.

The reduce the allotment of Rs. 140,38,08,500 for Education by Rs. 100/

స్వాతంత్ర్యం వచ్చి 28 సంవత్సరాలు దాటినా నేటికి ఉచిత నిర్భంధ ప్రాథమిక విద్య ప్రవేశపెట్టని ప్రభుత్వ చర్యకు.

To reduce the allotment of Rs,140,38,08,500 for Education by Rs 100/

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతమైన దేవరకొండ తాలూకా కేంద్రములో డిగ్రీ కళాశాల ప్రారంభించని ప్రభుత్వ చర్యకు నిరసనగా.

To reduce the allotment of Rs. 140,38,08,500 for Education by Rs. 100/-

For inability to take over all the Private management schools and colleges.

The Cut Motions Were negatived.

Mr. Speaker :—The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 140,38,08,500 under Demand No. XX. Education".

Motion was adopted and demand granted.

Mr. Speaker—The House now stands adjourned to meet again at 8-30 a.m. tomorrow.

(The House then adjourned to meet again at Half Past Eight on the 19th Day of March 1976.)